క్లుప్తంగా

20న సిద్దిపేటలో బహుజన దండయాత్ర



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): ఈనెల 20న జిల్లా కేంద్రంలో బహుజన దండయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమానికి బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మోహన్, నాయకులు యాదగిరి, బాబు, అశోక్, నరేష్, వినోద్ చారి, సంజీవ్, శంకర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌పై వివక్ష వీడండి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై అధికార పార్టీ నాయకులు వివక్ష వీడాలని మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ పరమేశ్వర్, కన్వీనర్ ఆగంరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తొగుట(దుబ్బాక)/మద్దూరు(హుస్నాబాద్)/చేర్యాల(సిద్దిపేట): మండలంలోని గుడికందులలో తూంకుంట సువర్ణకు మంజూరైన రూ. 25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ బైరాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే దూళ్మిట్ట, మద్దూరు మండలాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ పంపిణీ చేశారు. అనంతరం మర్మాములలో ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతిచెందిన ఉత్కం చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. చేర్యాల పట్టణ శివారు బండపల్లికి చెందిన ముస్త్యాల ఐలయ్యకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేష్ అందజేశారు.

విద్యుత్ ఉద్యోగులను ఆదుకోండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ వద్ద ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం కాంగ్రెస్, సీపీఎం, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 15న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన సభకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చొప్పరి రవికుమార్, అత్తు ఇమామ్, మధు, గయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడి ఆవు మృతి

నంగునూరు(సిద్దిపేట): పిడుగుపాటుకు గురై పాడి ఆవు మృతి చెందింది. ఈసంఘటన మండల పరిధిలోని ఆంక్షాపూర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన పిల్లి పోచయ్య రోజూ మాదిరిగానే తన పొలం వద్ద ఆవును కట్టేసి ఇంటికి వచ్చాడు. మంగళవారం రాత్రి పిడుగుపాటుకు గురై మృతిచెందింది. బుధవారం ఉదయం రైతు పొలం వద్దకు వెళ్లి చూడగా ఆవు మృతి చెంది ఉంది. సుమారు రూ. 60 వేలు విలువ చేసే ఆవు మృతి చెందడంతో రైతు బోరున విలపించాడు.

పొట్లపల్లి ఆలయ ఈఓగా కిషన్‌రావు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయ ఈఓగా కిషన్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తకొండ దేవస్థానం ఈఓగా విధులు నిర్వర్తిస్తున్న కిషన్‌రావుకు పొట్లపల్లి దేవస్థానం బాధ్యతలను అప్పగించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు.



పారిశుద్ధ్యం..అస్తవ్యస్తం

జగదేవ్‌పూర్‌లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్నారు. ఇటీవలే గ్రామానికి చెందిన ఓ విద్యార్థి డెంగీ బారిన పడ్డాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. – జగదేవ్‌పూర్(గజ్వేల్)



ముళ్ల పొదలు.. తప్పని తిప్పలు

ఇళ్ల మధ్య పెరిగిన ముళ్ల పొదలతో ఇబ్బంది పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పట్టణంలోని 16వ వార్డు శివాలయం వీధి వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. – గజ్వేల్‌రూరల్

గొల్ల, కురుమలు ఆర్థికంగా ఎదగాలి

కొముురవెల్లి(సిద్దిపేట)/నంగునూర్(సిద్దిపేట): గొల్ల, కురుమలు ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ తలారి కీర్తన అన్నారు. బుధవారం మండలంలోని గౌరయపల్లి, మర్రిముచ్చాలలో రెండో విడత గొర్రెలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, పద్మతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దప్ప, మండల పశువైద్యాధికారి విజయసారథి, కృష్ణారెడ్డి, తలారి కిషన్, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే రాంపూర్‌లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేశారు.

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించండి



దౌల్తాబాద్: సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు

దౌల్తాబాద్(దుబ్బాక): అంగన్‌వాడీ కార్యకర్తలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆది రంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్ల కార్యకర్తలు సమ్మెబాట పట్టారు.

తొగుట(దుబ్బాక): అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తుక్కాపూర్ సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన దీక్షలకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు.

ఎంపీకి వినతి

దుబ్బాకటౌన్: తమ డిమాండ్లు నెరవేర్చాలని బుధవారం దుబ్బాకలో అంగన్‌వాడీలు ర్యాలీ చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ నాయకుడు భాస్కర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి విన్నవించారు.

టిఫిన్ బాక్స్‌ల పంపిణీ



టిఫిన్ బాక్స్‌లు అందిస్తున్న రవీందర్‌రెడ్డి

సిద్దిపేటరూరల్: గ్రామంలోని ఉపాధిహామీ కూలీలకు మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో టిఫిన్ బాక్స్, వాటర్‌బాటిల్‌ను అందిస్తున్నట్లు సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని రాఘవాపూర్‌లో ఉపాధి కూలీలకు టిఫిన్ బాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్, సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రావు, సర్పంచ్ రమేశ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి, కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

గజ్వేల్‌రూరల్: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముదిరాజ్ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి పోసాని రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలో వారు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కొల్గూరు ఎంపీటీసీ జ్యోతి స్వామి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

దుబ్బాకటౌన్: ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవుని లలిత, ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమరాజ్‌సింగ్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

'ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయండి'

గజ్వేల్‌రూరల్: ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపు మేరకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లు పైబడి పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది యాదగిరి, పర్శరాములు, ప్రవీణ్, నాగరాజు, యాదయ్య, ఓదయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మిరుదొడ్డి(దుబ్బాక): పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ నరేష్ కోరారు. మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. మండల పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా తారస పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఆశీర్వదించండి



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: పట్టణంలోని అంబేద్కర్, ఆదర్శ హమాలీ సంఘం కార్మికులతో బుధవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం పోరాడిన నాయకుడిగా తనను ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం హుస్నాబాద్ గళాన్ని అసెంబ్లీలో వినిపిస్తానని హామీ ఇచ్చారు.

రాజ్యాధికార సాధనకు సంఘటితం కావాలి

మిరుదొడ్డి(దుబ్బాక): రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలని ఆర్ఎంఎస్ రాష్ట్ర నేత డాక్టర్ కుమార్ పిలుపునిచ్చారు. డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్), ఆర్ఎంఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర బుధవారం అక్బర్‌పేట- భూంపల్లి మండలానికి చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, ఆర్ఎంఎస్ రాష్ట్ర నాయకుడు సురేందర్‌సింగ్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు దుబాషి సంజీవ్, ఏగొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడలు

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈసందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బండారి మనీల, వెంకటయ్య, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జంగపల్లి వెంకటనర్సయ్య, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా సుభాష్‌రెడ్డి

దుబ్బాక: బీజేపీ దుబ్బాక మున్సిపల్ నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు బుధవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆయనకు నియామకపత్రం అందించి సన్మానించారు.

'ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలు'

దుబ్బాక: టీపీసీసీ అధికార ప్రతినిధి కత్తి కార్తీకను కోవర్టు అంటే సహించేది లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్ణాల శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. కత్తి కార్తీకను చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వర్గం కోఅవర్టు అని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఆదరణను చూసి ఓర్వలేకే బురద జల్లుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

సిద్దిపేటజోన్: రాజకీయ పార్టీల ప్రతినిధులతో సిద్దిపేట ఆర్డీఓ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రమేష్‌బాబు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి ఫారం 9, 10, 11, 11ఎ, 11బీలను అందజేశారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం అక్బర్‌పేట- భూంపల్లి మండల కేంద్రంలో మండలస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు అంకితం కాకుండా క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, బీజేపీ నాయకుడు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. కాగా ఇటీవల రాష్ట్రస్థాయిలో ఉత్తమ కళాశాల ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు సన్మానించి అభినందించారు.

హబ్సీపూర్‌లో..

దుబ్బాకరూరల్: మండలంలోని హబ్సీపూర్‌లో మండలస్థాయి క్రీడా పోటీలను బుధవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. క్రీడా ప్రాంగణాలు నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అస్క రవి పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

దౌల్తాబాద్(దుబ్బాక): శారీరక ధృడత్వానికి క్రీడలు ఎంతో అవసరమని మండల విద్యాధికారి బండి నర్సవ్వ అన్నారు. బుధవారం ఎంజేపీ గురుకుల పాఠశాలలో అండర్ 14, 17 మండలస్థాయి క్రీడలను ప్రారంభించారు. మొదటి రోజు పీడీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలను నిర్వహించారు.

మట్టి గణపతులను పూజిద్దాం



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత తదితరులు

హుస్నాబాద్: ప్రకృతి హితం.. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత పిలుపునిచ్చారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 18న వినాయక చవితి సందర్భంగా ఇళ్లలో మట్టి వినాయకులను ప్రతిష్ఠించుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలను సంస్థ పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుభాష్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ టెక్నాలజీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పాటిమీది జగన్మోహన్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలో నియోజకవర్గ సోషల్ మీడియా బాధ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపఎన్నికలో రఘునందన్‌రావు యువతకు మాయ మాటలు చెప్పి గెలిచారని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పట్టణంలో కేన్సర్‌తో మృతిచెందిన రుత్విక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

మిరుదొడ్డి(దుబ్బాక): రానున్న రోజుల్లో దేశంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అక్బర్‌పేట- భూంపల్లి మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి



శిక్షణ పొందిన మహిళలతో ప్రజా ప్రతినిధులు

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్లాయపల్లి, చెలుకలపల్లిలో బుధవారం శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పాపయ్య, సర్పంచ్‌లు జీవిత బాబు, మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ఉపాధ్యాయులు మార్గదర్శకులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి తదితరులు

సిద్దిపేటజోన్: ఉపాధ్యాయులు మార్గదర్శకులని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల అన్నారు. బుధవారం రాత్రి విపంచి ఆడిటోరియంలో ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ మహిళ విభాగం నాయకులు, పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని వర్గల్ జెడ్పీటీసీ బాలమల్లుయాదవ్ అన్నారు. బుధవారం ఎంఈఓ సునీత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి, ఎంపీపీ లతా రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **విద్యుత్ లైన్ పనులు ప్రారంభం**

కొముురవెల్లి(సిద్దిపేట): చేర్యాల మండలంలోని చిట్యాల సబ్‌స్టేషన్ నుంచి మర్రిముచ్చాలకు ప్రత్యేక విద్యుత్ లైన్ పనులను ఎంపీపీ తలారి కీర్తన సర్పంచ్ పద్మతో కలసి బుధవారం ప్రారంభించారు.

◆ **పరామర్శ**

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌కు చెందిన రాగుల సాయికుమార్ అనారోగ్యంతో మృతి చెందగా.. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి. రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. అలాగే బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్‌రెడ్డి ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేశం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, వివిధ పార్టీల నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్, రాము, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సాయం**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చర్ల అంకిరెడ్డిపల్లికి చెందిన గైనేని బాలయ్య, కొహెడ ఎల్లయ్య ఇటీవల మృతిచెందగా, బుధవారం బీజేపీ నాయకుడు చక్రధర్‌గౌడ్ వారి కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు జనార్దన్, శివకుమార్, ఉప సర్పంచ్ రవీందర్, తదితరులు ఉన్నారు.

◆ **ఉచిత పశువైద్య శిబిరం**

కొముురవెల్లి(సిద్దిపేట): మండలంలోని కిష్టంపేటలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 40 పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు, 125 పశువులకు గాలికుంటు టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి విజయసారథి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

◆ **నూతన నియామకం**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని గంగాపూర్ పీఏసీఎస్ డైరెక్టర్ పన్యాల శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా.. ఆ స్థానంలో మందపల్లికి చెందిన బెంద్రం రాజిరెడ్డిని సొసైటీ కో ఆప్షన్ సభ్యుడిగా నియమిస్తూ సొసైటీ పాలకవర్గం బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. రాజిరెడ్డిని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, సొసైటీ చైర్మన్ కనకరాజు, సభ్యులు సన్మానించారు.

◆ **కూరగాయల మార్కెట్ ప్రారంభం**

దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని ఉప్పరపల్లిలో బుధవారం సర్పంచ్ చిత్తారిగౌడ్, వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్‌యాదవ్, ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **భూమి పూజ**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వీరన్నపేటలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు బుధవారం సర్పంచ్ కొండపాక భిక్షపతి, ఎంపీటీసీ సభ్యుడు ఎలికట్టె శివశంకర్, ఉపసర్పంచ్ వెంకటేశం, విగ్రహ కమిటీ అధ్యక్షుడు బింగి చంద్రం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి సాయిబాబు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **ముందస్తు అరెస్ట్**

హుస్నాబాద్: పట్టణంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన సందర్భంగా పలు పార్టీల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. వారిలో వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ అయిలేని మల్లిఖార్జున్ రెడ్డి, ఏఐఎఫ్‌బీ నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్ ఉన్నారు.

◆ **నష్టపరిహారం అందించాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): చిన్నకోడూరు మండలం అనంతసాగర్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ మహిళా కో చైర్మన్ గాడిపల్లి అరుణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేటలో ఆమె మాట్లాడుతూ.. గాయపడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.

◆ **పౌష్టికాహారంపై అవగాహన**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ పాల్కంపల్లి జయంతి మాట్లాడుతూ పౌష్టికాహారంతో తల్లీ బిడ్డలు క్షేమంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూములుగౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

◆ **క్షీరాభిషేకం**

బెజ్జంకి(సిద్దిపేట): అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల అన్నారు. బుధవారం బెజ్జంకిలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ల చిత్రపటానికి అంగన్‌వాడీలు క్షీరాభిషేకం చేశారు.